# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 508 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, గురువారం.06 .11.2025 పేజీలు : 6 వెల : రూ.4













# కార్తీక పౌర్ణమి విశిష్టత.

హైదరాబాద్ నివాస్ న్యూస్ ప్రతినిధి నవంబర్ 5

కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి హిందువులకు పరమ పవిత్రమైన రోజు.

ఇది మహా శివరాత్రితో సమానమైన పుణ్యదినం.

ఈ పర్వదినాన్ని "త్రిపురి పూర్ణిమ"

"దేవ దీపావళి" అని కూడా అంటారు.

మహాభారత కథనాన్ని అనుసరించి కార్తికేయుడు తారకాసురుని సంహరించినరోజే కార్తీక పౌర్ణమి.

ప్రజలను నానారకాలుగా హింసిస్తున్న తారకాసురుడు ఇక లేడన్న ఆనందంతో దీపాలు వెలిగించి సంబరం చేసుకున్నారు.

వెయ్యేళ్ళ రాక్షసుల పాలన అంతరించిన శుభసందర్భంగా మహాశివుడు తాండవం చేశాడని పురాణాలు చెప్తున్నాయి.

కార్తీక పౌర్ణమి అటు శివునికి, ఇటు విష్ణుమూర్తికి కూడా ప్రియమైన రోజు.

ఈరోజున దీపం వెలిగిస్తే తెలిసీ తెలీక మనం చేసిన పాపాలన్నీ హరించుకుపోతాయి.

కార్తీక సోమవారాల్లో, కార్తీక పౌర్ణమి రోజున రుద్రాభిషేకం చేయిస్తారు.

ఈ విశిష్ట దినాన సత్యన్నారాయణ వ్రతం చేసుకోవడం చాలా శ్రేష్ఠం.

రోజంతా ఉపవాసం ఉండి, సాయంత్రం 365 వత్తులతో కూడిన దీపాన్ని వెలిగిస్తారు.

రోజుకు ఒక ఒత్తి చొప్పున ఏడాది మొత్తాన్ని సూచిస్తాయి ఈ ఒత్తులు.

కొందరు దీపాలను అరటిదొన్నెపై ఉంచి నదిలో లేదా కొలనులో వదులుతారు.

ఇంకొందరు శివాలయంలో దీపాలు వెలిగిస్తారు.

ఆ వీలు లేనివారు ఇంట్లోనే దేవునిముందు లేదా తులసికోట ఎదుట దీపం వెలిగిస్తారు.

కార్తీక పౌర్ణమి నాడు శివాలయంలో దీపారాధన చేయడం అంటే ముక్కోటి దేవతలనూ పూజించడమే.

సకల పుణ్యనదుల్లో స్నానం చేసిన ఫలం దక్కుతుంది.

కార్తీక పౌర్ణమినాడు చేసే దీపారాధనతో ఇహలోకంలో సుఖసౌఖ్యాలు, పరలోకంలో ముక్తి లభిస్తాయి.

పౌర్ణమినాడు చేసే దీపారాధన చాలా విశిష్టమైంది, సాధారణంగా కృత్తిక నక్షత్రం కార్తీక పౌర్ణమి కలసి వస్తుంటాయి.

ఈనక్షత్రంలో దీపారాధన చేయడం శ్రేష్ఠం.

ఈ నక్షత్రంలో చేసే దీపారాధనకు కృత్తిక దీపం అనే పేరుకూడా ఉంది.

కార్తీక పౌర్ణమి విశిష్టత, ఏం చేస్తే ఎలాంటి ఫలితాలు పొందవచ్చో తెలుసుకుందాం...

కార్తీకపౌర్ణమి రోజు దీపం వెలిగిస్తే మనం తెలిసీ తెలియక చేసిన పాపాలన్నీతొలగిపోతాయి.

ముఖ్యంగా కార్తీక పౌర్ణమి నాడు తెల్లవారుజామున సముద్రంలో లేదా నదిలో స్నానం చేయడం శుభప్రదం.

నదిలో స్నానం చేసే అవకాశం లేనివారు ఉదయాన్నే లేచి స్నానం చేసి ఆలయానికి వెళ్లి దీపం వెలిగించి, పూజలు నిర్వహించాలి...

ఉసిరిదీపం.

పౌర్ణమినాడు ఉదయాన్నే లేచి తలస్నానం చేసి గుడికి వెళ్లి దేవుని దర్శించిన అనంతరం, సాయంత్రం శుచిగా ఉసిరికాయతో దీపాలు వెలిగించాలి.

బియ్యపిండితో ప్రమిదలు చేసి ఆవు నెయ్యితో దీపాన్ని వెలిగించాలి.

అనంతరం బ్రాహ్మణులకు దానం ఇవ్వాలి.

దీపారాధనకు ఆవు నెయ్యి దొరకకపోతే నువ్వుల నూనె కూడా వాడవచ్చు.

365వత్తుల దీపం:

కార్తీక పౌర్ణమిన రోజంతా ఉపవాసం ఉండి, సాయంత్రం 365 వత్తులతో దీపాన్ని వెలిగించాలి.

రోజుకు ఒక ఒత్తి చొప్పున ఏడాది మొత్తాన్ని సూచిస్తాయి. కార్తీక పౌర్ణమి రోజు శివాలయంలో దీపారాధన చేయడం అంటే ముక్కోటి దేవతలనూ పూజించడమే.

సకల పుణ్యనదుల్లో స్నానం చేసిన ఫలం దక్కుతుంది. శివుడి దర్శనం.

పౌర్ణమి రోజు శివాలయంలో పెట్టే ఆకాశదీపాన్ని దర్శించుకుంటే.. సాక్షాత్తు ఆ పరమశివుడినే దర్శించుకున్న ఫలితం లభిస్తుంది.

కార్తీక పౌర్ణమి రోజు విష్ణువు మత్స్యఅవతారంలో దర్శనిమిస్తాడు.

పాయసం నైవేద్యం.

కార్తీక పౌర్ణమి రోజు శివుడికి రాత్రి పాయసం నైవేద్యంగా సమర్పించాలి.

కార్తీక పౌర్ణమి రోజు నాలుగు వైపులు ఉండే దీపాన్ని వెలిగించాలి.

ఉత్తర, దక్షిణ, తూర్పు, పడమర వైపులుగా ఉండే ఈ దీపాన్ని ఆంజనేయుడి విగ్రహం ముందు వెలిగిస్తే మంచిది... హనుమంతుడి అనుగ్రహం కలుగుతుంది.

కార్తీకేయుడికి..

కార్తీక మాసం కార్తీకేయుడికి ప్రత్యేకమైనది.

అలాగే తులసి మాత పుట్టినరోజు కూడా.

అలాగే తులసి వివాహం లేదా తులసి పూజ చేయడానికి ఇది ఆఖరి రోజు.

మహామృత్యుంజయ మంత్రం:

కార్తీక పౌర్ణమి రోజు మహా మృత్యుంజయ మంత్రం జపించాలి.

ఓం త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టి వర్ధనం ఉర్వారుక మివ బంధనాన్ మృత్యోర్ముక్షీయ మామృతాత్"

అనే ఈ మంత్రాన్ని 108సార్లు జపించాలి.

సాయంకాల దీపం:

కార్తీక పౌర్ణమి రోజు సాయంత్రం ఇంట్లో దీపాలు వెలిగిస్తే చాలా మంచిది.

ముఖ్యంగా ఇంటి ముందు, తులసికోట దగ్గర దీపాలు వెలిగిస్తే సర్వపాపాలు తొలగి శుభం కలుగుతుంది.

దీపం వెలిగించే అవకాశం లేనివాళ్లు శివాలయంలో ఆవు నెయ్యి సమర్పించినా, మంచి ఫలితం కలుగుతుంది.

ఆశ్వమేధ యాగం ఫలితం:


ఈ కార్తీక పౌర్ణమి రోజు స్నానం చేసి దీపం వెలిగించడం వల్ల అశ్వమేధ యాగం చేసినంత ఫలితం దక్కుతుంది. ఇలా ఇవాళ దీపం వెలిగించడం వల్ల అన్ని కోరికలు తీరుతాయి.

కార్తీక పౌర్ణమినాడు నమక, చమక, మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం చేస్తే శివుడు ప్రసన్నుడౌతాడని పురాణాలు చెబుతున్నాయి.

కార్తీకపౌర్ణమి రోజు తులసికోటలో తులసి మొక్కతోపాటు ఉసిరికొమ్మ(కాయలతో) పెట్టి తులసి చెట్టుపక్కన రాధాకృష్ణుని విగ్రహాన్ని వుంచి పూజిస్తే యువతులు కోరుకున్న వ్యక్తి భర్తగా వస్తాడని ప్రతీతి.

ఈ కార్తీకపౌర్ణమి రోజున ఉసిరిక దానం చేయడం వల్ల దారిద్ర్యం తొలగిపోతుంది.

ఈ రోజు లలితాదేవిని సహస్రనామాలతో పూజిస్తే




ఆ దేవి మనకు సకల ఐశ్వర్యాలు కలిగిస్తుంది.

ఈ కార్తీకపౌర్ణమి రోజున దీపారాధన చేయడంవల్ల శివుని అనుగ్రహం కలుగుతుందని,

ఆరిపోయిన దీపాన్ని వెలిగించినా పుణ్యం కలుగుతుందని పూర్వీకులు చెబుతుంటారు.

**పఠించవలిసిన శ్లోకం:**

**"కీటాః పతంగాః మశకాశ్చ వృక్షాః**
**జలే స్థలే యే నివసంతి జీవాః!**
**దృష్ట్వా ప్రదీపం నచ జన్మ భాగినః**
**భవంతి త్వైం శ్వవచాహి విప్రాః!!"**

చదువుతూ...

దీపం వెలిగించి దీప శిఖలో దామోదరుణ్ణి కానీ, త్రయంబకుడిని కానీ ఆవాహన చేసి పసుపో, కుంకుమో, అక్షతలో వేయాలి.

అది కార్తీక దీపం దానికి నమస్కారం చేయాలి.

ఆరోజు దీపం చాలా గొప్పది.

ఆ దీపపు వెలుతురు మనమీద పడినా చాలు.

ఈ పవిత్ర దినాన విష్ణువాలయంలో స్థంబదీపం పెట్టిన వారు శ్రీమహవిష్ణువుకి ప్రీతివంతులవుతారు.

**ఈ దీపాన్ని చూసినవారి పాపాలు పటాపంచలవుతాయని విశ్వసిస్తారు. స్థంబ దీపం పెట్టని వారి పితృదేవతలకు నరక విముక్తి కలగదంటారు**

# కేసీఆర్, హరీష్ అరెస్టులు ఎప్పుడురేవంత్

హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 5బి జె పిలో బి ఆర్ ఎస్ విలీనం అవుతుందని సీఎం రేవంత్ అన్నారు. జూబ్లీహిల్స్ రహమత్ నగర్ రోడ్ షోలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ లక్ష కోట్లు కొల్లగొట్టారని మోదీ, అమిత్ షా అన్నారు. మరి కేంద్రం ఎందుకు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయలేదు. కేసీఆర్,హరీశ్ లను ఎప్పుడు అరెస్ట్ చేస్తారో చెప్పాలి. ఈ నెల 11లోగా వారిని అరెస్ట్ చేయాలని అన్నారు. ఫార్ములా-ఈ రేసు కేసులో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ అనుమతి ఎందుకు ఇవ్వడం లేదని ముఖ్యమంత్రి



ప్రశ్నించారు.

# అమరావతి స్కిల్ డెవలప్ మెంట్ పై మంత్రి నారా లోకేష్ సమీక్ష.



అమరావతి నివాస్ నవంబర్5

రాష్ట్రవ్యాప్తంగా జాబ్ మేళాల ద్వారా 78 వేల మందికి ఉద్యోగాలు. ఇండస్ట్రీ కనెక్ట్ తో ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు.


నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి









## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875


## లండన్ లోని మే ఫెయిర్ హాల్ లో జరిగిన ఓ కార్యక్రమంలో ఐఓడి సంస్థ నుంచి రెండు ప్రతిష్టాత్మక అవార్డులను నారా భువనేశ్వరి అందుకున్నారు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 5**

ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ హెూదాలో డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డు ను ప్రజా సేవ, సామాజిక ప్రభావం అంశాల్లో విశిష్టమైన సేవలు అందించినందుకు గాను ప్రతిష్టాత్మక ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ నుంచి అందుకున్నారు. ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సు విభాగంలో హెరిటేజ్ ఫుడ్స్ కు గోల్డెన్ పీకాక్ అవార్డును కూడా శ్రీమతి నారా భువనేశ్వరి అందుకున్నారు. లండన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.


## తిరుమలసీఎం చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్రంలో 5 వేల ఆలయాల నిర్మాణం.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 5**

ప్రతి రాష్ట్ర రాజధానిలో శ్రీవారి ఆలయాల నిర్మాణం.. దేశవ్యాప్తంగా టీటీడీ ఆలయాల్లో నిత్యాన్న ప్రసాదం. టీటీడీకి త్వరలో 100 ఎలక్ట్రిక్ బస్సులు ఇస్తామని కేంద్రమంత్రి కుమారస్వామి హామీ. శ్రీవారి మెట్ల మార్గంలో మరిన్ని భద్రతా చర్యలు. అమరావతిలో రూ.175 కోట్లతో శ్రీవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం. పరకామణి చోరీ ఘటనపై సీఐడీ విచారణ సాగుతోంది : టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు

## తెలంగాణ యువతకు ఇండియన్ ఆర్మీ శుభవార్త చెప్పింది



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్5**

భారత సైన్యంలో చేరేందుకు తెలంగాణలో 'అగ్నివీర్'రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ అగ్నివీర్ల నియామక ర్యాలీ ఈ నెల 10 నుంచి 22 వరకు హన్మకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరగనుంది. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్, ట్రేడ్స్‌మెన్ తదితర పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. పదో తరగతి అర్హత ఉన్న వాళ్లు క్వాలిఫికేషన్ కు అర్హులు. సంబంధిత నోటిఫికేషన్ ఇప్పటికే మార్చి 12 విడుదలై www.joinindianarmy.nic.in వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసినట్లు బోర్డు తెలిపింది. నియామక సంబంధిత వివరాల కోసం అభ్యర్థులు సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయాన్ని టెలిఫోన్ నంబర్లు 040-27740059, 27740205 లకు సంప్రదించవచ్చు.

## సైన్స్ ఎక్స్‌ఫోజర్‌కు రాష్ట్ర విద్యార్థులు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి బ్యూరో : ఢిల్లీలో జరిగే సైన్స్ ఎక్స్‌ఫోజర్ టూర్‌కు రాష్ట్ర విద్యార్థులు ఎంపికయ్యారు. ఎపి సైన్స్ సిటీ, సమగ్రశిక్ష అభియాన్ ఆధ్వర్యాన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు జిల్లాకు ఇద్దరు చొప్పున మొత్తం 52 మంది ఎంపికయ్యారు. గన్నవరం విమానాశ్రయం నుంచి బుధవారం విమానంలో వీరంతా ఢిల్లీకి బయలుదేరారు. సైన్స్ ఎక్స్‌ఫోజర్ సందర్శనకు బయలుదేరిన విద్యార్థుల బృందానికి మంత్రి లోకేష్ అభినందనలు తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ టూర్ ద్వారా ప్రాక్టికల్‌గా విద్యార్థుల్లో సైన్స్ అండ్ టెక్నాలజీపై అవగాహన పెరుగుతుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు విజ్ఞానంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, రోడ్లు భవనాలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబు, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, సమగ్రశిక్ష డైరెక్టర్ బి శ్రీనివాసరావు, సైన్స్ సిటీ ఆఫ్ ఎపి సిఇఒ కేశినేని వెంకటేశ్వర్లు.. విద్యార్థులకు అభినందనలు తెలిపారు.


## శ్రీవారికి వెండి గంగాళం విరాళం



**తిరుమల నివాస్ న్యూస్ నవంబర్5**

హైదరాబాద్ కు చెందిన జక్కారెడ్డి శ్రీనివాసులు రెడ్డి అనే భక్తుడు తిరుమల శ్రీవారికి మంగళవారం ఉదయం రూ.30 లక్షలు విలువైన 22 కేజీల వెండి గంగాళాన్ని విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ముందు ఆలయ అధికారులకు గంగాళాన్ని అందజేశారు.

## ఏపీలో 120 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు




**అమరావతి నివాస్ న్యూస్ నవంబర్ 5**

అమరావతి ఏపీలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ తనిఖీలు చేపట్టింది. 120 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధికారులు సోదాలు చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం, ప్రకాశం జిల్లాలోని ఒంగోలు, విజయనగరం జిల్లాలోని భోగాపురం తదితర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి.

## ముఖ్యమంత్రి సహాయనిధి సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. నర్వ మండలం. తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్యకార, క్రీడా మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రివర్యులు. డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారంగా సీ.ఎం ఆర్ ఎఫ్ చెక్కు అందజేత. మక్తల్ నియోజకవర్గం నర్వ మండలంలోని కల్వాల గ్రామానికి చెందిన ఖాజా హుసేన్ లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయని నిధి చెక్కు అందజేత.. నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల మరియు కల్వల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఈ చెక్కుని అందజేయడం జరిగింది

## 6 కోట్ల గోతాలు సిద్ధం , రైతులకు 50 వేల టార్పాలిన్‌లు ఉచితంగా



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 5**

ఖరీఫ్ సీజన్‌కు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం, 24 గంటల్లోపే రైతు ఖాతాలో నగదు జమ కూటమి ప్రభుత్వములోనే రైతులకు న్యాయం – మంత్రి నాదెండ్ల మనోహర్

## జనసేన పార్టీ ఇంచార్జ్. డాక్టర్. మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో భారీ చేరికలు.

నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మండల కేంద్రంలో భారీగా జనసేన పార్టీలో చేరికలు డాక్టర్ మణికంఠ గౌడ్ బుధవారం. మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ చేరికలు నిర్వహించడం జరిందింది. తెలంగాణ జనసేన పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మండల కేంద్రంలో పార్టీలో వివిధ గ్రామాలకు చెందిన యువకులు జనసేన పార్టీ కోసం తమవంతుగా కొడంగల్ నియోజకవర్గం లో కూడా పార్టీ బలోపేతం కోసం పనిచేస్తామని జనసేన



పార్టీలో చేరడం జరిగింది పార్టీలో చేరిన వారు ఆంజనేయులు ,అజయ్ కుమార్, గుండురాజ్, సదానంద్, నరేష్, పరమేశ్, రాఘవులు, అంజి, నాగేష్, రమేష్, చిన్న, కృష్ణ, శివరాజ్, రాజ్ తదితరులు. డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రజా సమస్యల కోసం ప్రశ్నించడం కోసం ఎంత దూరమైన వస్తాం అని చెప్పారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మక్తల్ నియోజవర్గ ముఖ్య నాయకులు గౌడి బాల్ రెడ్డి, శివ ప్రసాద్, భీమేష్ ముదిరాజ్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ కాలనీ దేవస్థానంలో కార్తీక పౌర్ణమి వేడుకలు వైభవంగా

నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం నవంబర్ 5 నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో శ్రీరామ సహిత సత్యనారాయణ స్వామి మరియు శ్రీ శిరిడి సాయిబాబా దేవస్థానంలో కార్తీక పౌర్ణమి వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కాలనీవాసులందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలనే ఆకాంక్షతో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ అన్నం రాజు శ్రీనివాస్, అన్నం రాజు సురేష్, సలహాదారులు వెంకటరత్నం, చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రధాన కార్యదర్శి బి. నరేందర్



రెడ్డి, ఉపాధ్యక్షులు కందాడి శ్రీనివాస్ రెడ్డి, ముక్కెర కరుణాకర్ రెడ్డి, కమిటీ సభ్యులు సాయిలు, రెడ్యానాయక్, భద్రు నాయక్, సాయి గౌడ్, అభిలాష్ రెడ్డి తదితరులు పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో భక్తి శ్రద్ధలు కనబరిచారు.ల కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాన్ని పుష్పాలతో, విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించగా, భారీ సంఖ్యలో భక్తులు హాజరై దీపాలను వెలిగించి, స్వామివారి కృపను పొందారు.







# విద్యార్థులపై హాస్టల్ వాచ్‌మెన్ వికృత చేష్టలు




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 5**

ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ వాచ్‌మెన్ హరిగోపాల్ విద్యార్థులపై వికృత చేష్టలకు పాల్పడ్డాడు. ఈ దారుణ ఘటన తిరుపతిలో చోటు చేసుకుంది. అర్ధరాత్రి విద్యార్థులను గదికి పిలిపించుకొని నీలి చిత్రాలు చూపించి అఘాయిత్యాలకు పాల్పడుతున్నాడు. ఈ విషయాన్ని విద్యార్థులు తల్లిదండ్రులకు చెప్పడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. దాంతో అలిపిరి పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు వార్డెన్ పై పోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదుచేశారు.

# కమ్యూనిస్టులు దేశాన్ని ఎంత భ్రష్టు పట్టించారో అర్థమౌతుంది



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 5**

అన్యంపుణ్యం ఎరగని గిరిజన బిడ్డలను పోరాటం పేరుతో తుపాకీ పట్టించి వాళ్ల జీవితాలను నాశనం చేస్తున్నారు. ఈ అమ్మాయి వయసు చూస్తే కనీసం 14 ఏళ్లు ఉండకపోవచ్చు.. ఎట్టకేలకు పోలీసుల ముందు తుపాకీ వదిలేసి లొంగిపోయింది. భద్రతా దళాల యాంటి టెర్రర్ ఆపరేషన్లలో ఇంత చిన్న వయసులోని యువతీయువకులు మరణిస్తే చాలా అవేదన కలిగిస్తుంది!

# జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ ప్రచారం లో ములుగు నియోజకవర్గ యూత్ కాంగ్రెస



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 5**

జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపును కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టత్మకంగా తీసుకుంది. కాంగ్రెస్ పార్టీ గెలుపు తో మరింత బలం తో ముందుకు వెళ్లాలంది. కాంగ్రెస్ పార్టీ ఆలోచన అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి వర్యులు డా,,ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా లికాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్న సూచనలతో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తో కలిసి ప్రచారంలో ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ తో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ లో విస్తృత ప్రచారంలో పాల్గొన్న ములుగు నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు.

# వేల కోట్ల ఆస్తి.. అయినా క్యాబ్ నడుపుతున్నాడు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్5**

ఫిజీ దేశానికి చెందిన 86 ఏళ్ల ఓ వ్యాపారవేత్త రూ.వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యానికి అధిపతి అయినా ఇప్పటికీ క్యాబ్ నడుపుతున్నారు. ఇలా వచ్చిన డబ్బులతో ఆయన ఏటా ఇండియాలోని 24 మంది పేద బాలికలకు చదువు చెప్పిస్తున్నారు. తన పిల్లల్లా పేద ఆడపిల్లలకు చదువు చెప్పిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆయన ఆశిస్తున్నారు. భారత్ నుంచి వలసవెళ్లిన ఆయన తండ్రి 5 పౌండ్లతో ఈ వ్యాపార సామ్రాజ్యం నిర్మించడం గమనార్హం

# కార్తీక పౌర్ణమి రోజున కోటప్పకొండలో కోటి దీపోత్సవం.







**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్5**

సాయంత్రం 5గంటలకు. నరసరావుపేట పట్టణంలో ప్రముఖ కిరాణా వ్యాపారులు కోట వెంకట కోటయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కోటి దీపోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి హిందూ బంధువులందరూ కదిలి రావలసిందిగా కోరుతున్నాం

# బోయిన్ పల్లిలో చిన్నారికి డాన్స్ మాస్టర్ వేధింపులు.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 5**

ఓల్డ్ బోయినపల్లిలోని సుబ్బు డాన్స్ స్టూడియో నిర్వాహకుడు జ్ఞానేశ్వర్ నాలుగేళ్ల బాలికపై అసభ్యంగా ప్రవర్తించాడు. 2 నెలలుగా డాన్స్ స్కూల్కు వెళ్తున్న చిన్నారి ఈమధ్య ఆకస్మికంగా మానేసింది. చిన్నారి చెప్పిన వివరాల మేరకు తల్లిదండ్రుల ఫిర్యాదుతో బోయినపల్లి పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. స్టూడియోను మూసివేసినట్లు ఉత్తర మండల డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు..!!

# కేసరగుట్టలో కార్తీక పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న మల్లారెడ్డి







నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర నవంబర్ 5కీసర మండలంలోని చారిత్రక కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి సతీసమేతంగా ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామివారికి పవిత్రమైన అభిషేకం నిర్వహించి, దర్శనం చేసిన మల్లారెడ్డి దంపతులు అనంతరం ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించి దీపారాధన చేశారు. కార్తీక మాసంలో దీపారాధన చేయడం వల్ల సకల శుభాలు కలుగుతాయని ఆలయ పండితులు తెలిపారు. పూజ కార్యక్రమాల అనంతరం, ఆలయ అర్చకులు మల్లారెడ్డి మరియు సతీమణికి స్వామివారి శేష వస్త్రాలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# సిద్ధార్థ కాలనీకి కీలక దారి మూసివేత –ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ దమ్మాయిగూడ నవంబర్ 5 దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అణుశక్తి నగర్ వాటర్ ట్యాంక్ నుండి సిద్ధార్థ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిని కొందరు వ్యక్తులు అక్రమంగా మూసివేయడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కాలనీకి నేరుగా వెళ్లే ఈ మార్గం నిలిచిపోవడంతో, ప్రజలు వందల మీటర్లు అదనంగా చుట్టూ తిరిగి మెయిన్ రోడ్ ద్వారా మాత్రమే ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది.

ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ

"పిల్లలు పాఠశాలలకు వెళ్లడం, వృద్ధులు ఆసుపత్రులకు చేరడం, ప్రతిరోజు ఉద్యోగాలకు వెళ్లే వారికి పెద్ద ఇబ్బంది ఏర్పడింది. ప్రజల ప్రయాణ హక్కులను అడ్డుకోవడానికి ఎవరికీ అధికారం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారుల నిర్లక్ష్యంపై వాళ్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించినా సమస్యపై ఎవరూ స్పందించడం లేదని మండిపడ్డారు.


ఇదిలా ఉండగా, కాలనీలో ప్రారంభించిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో రహదారి పరిస్థితి మరింత దారుణంగా మారినట్లు తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కొందరు రోడ్డును మూసివేయడం ద్వారా ప్రజల సౌకర్యాన్ని దెబ్బతీస్తున్నారని వారు ఆరోపించారు. అత్యవసరంగా అధికారులు జోక్యం చేసుకుని మూసివేసిన రహదారిని వెంటనే తెరిపించాలి. నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలి. అని సిద్ధార్థ కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

# శ్రీరామ్ నగర్ కాలనీలో సీసీ రహదారి పనులకు శ్రీకారం



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం నవంబర్ 5 నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక నెరవేరింది. కాలనీలో సీసీ రహదారి నిర్మాణ పనులను బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మాది రెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ం ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుంటుందని, నాణ్యతతో సీసీ రహదారిని త్వరితగతిన పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందిస్తామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ పార్టీ ధ్యేయమని స్పష్టం చేశారు. శ్రీరామ్ నగర్ కాలనీ వాసులు నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, రహదారి పనులు ప్రారంభమవ్వడంతో తమకు చాలా ఉపశమనంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాఘవేంద్రరావు, జనరల్ సెక్రటరీ శ్రీకాంత్, కాలనీ ప్రముఖులు భాస్కర్ రెడ్డి, మాదిరెడ్డి రాజిరెడ్డి, ఆశిష్, కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాము పగబట్టేసింది పటేలా



జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్

నవంబర్ 5 జగిత్యాల జిల్లాలో విచిత్ర ఘటన.. నెల రోజుల్లోనే ఏడుసార్లు కాటు వేసిన పాము... గొల్లపల్లి మండలం, బొంకూరు గ్రామంలో డ్రైవర్‌గా పని చేసుకుంటున్న 28 ఏళ్ల యువకుడుని గత నెలలో కాటేసిన పాము... చికిత్స చేయించుకోవడంతో తప్పిన ప్రాణాపాయం... అయితే మరోసారి కాటేయడంతో.. ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇంటికి రాగానే మళ్లీ కాటు వేసిన పాము...ఇలా నెల రోజుల్లోనే ఏడుసార్లు కాటేయడంతో.. భయాందోళనలో కుటుంబ సభ్యులు...

# రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్





**ములుగు నివాస్ న్యూస్ నవంబర్ 5**

నాడు ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి గ్రామంలో పౌర సరఫరాల సంస్థ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం నిర్వహించే వారు రైతులకు సహకరించాలని కొనుగోలు విషయంలో ఎటువంటి సంబంధం లోటు పాట్లు లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు,రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అలోత్ దేవ్ సింగ్,గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లుట్ల రాజన్న,మాజీ సర్పంచ్ కెక్కెర్ల అశోక్ గౌడ్,జంజీరాల దేవయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుక్కల నాగరాజు,గూడెపు రాకేష్,మాజీ వార్డు సభ్యులు సురం మల్లేష్,నాగిరెడ్డి,చిలువేరు సాంబయ్య,అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు

# మొక్కజొన్న విత్తన కంపెనీలతో జాగ్రత్తలు వహించాలని రైతులను కోరిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు

## రైతులు నకిలీ విత్తనాలతో మోసపోవద్దని సూచించారు





**ఏటూరునాగారం నివాస్ న్యూస్ నవంబర్ 5**

ఏటూరునాగారం రైతులకు విజ్ఞప్తి చేస్తున్న మొక్కజొన్న ఏజెంట్లను ఎన్నుకునే విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని వారితో అగ్రిమెంట్ రాయించుకోవాలని అన్నారు. అదేవిధంగా మొక్కజొన్న ఏజెంట్ మొక్కజొన్నకు అనువైన భూమిన కాద అని రైతులతో చర్చించాలని మొక్కజొన్నకు అనువైన భూమి అయితే మొక్కజొన్నను పంట పండించేందుకు అగ్రిమెంట్ చేసుకోవాలని అలా కాక రైతులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని మొక్కజొన్న వెయ్యాలని చెప్పే ఏజెంటు అగ్రిమెంట్ రాసిస్తేనే మొక్కజొన్నను వేసుకోవాలని రైతులను చిటమట రఘు కోరారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,పోలబోయిన గోపాల్, సాధనపెల్లి లక్ష్మయ్య, తూర్పటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఎక్సైజ్ సీఐ వేధింపులకు మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 5

ఈ సీఐ వేధింపులకు గతంలో ఎస్ఐ కూడా ఆత్మహత్యాయత్నం కుటుంబసభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయం నుంచి బయటపడిన మహిళా కానిస్టేబుల్ కొత్తగూడెం ఎక్సైజ్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగిన మహిళా కానిస్టేబుల్ కుటుంబసభ్యులు ఈ ఆందోళనకు మద్దతు తెలిపిన మిగతా మహిళా, పురుష కానిస్టేబుళ్లతో పాటుగా ఒక ఎస్ఐ మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం ఒక డ్రామా అంటూ కొట్టిపారేసిన సీఐ తనపై అందరూ తిరగబడితే వారి పేర్లు రాసి తాను ఆత్మహత్య చేసుకుంటా అని సదరు

మహిళా సీఐ బెదిరింపులు స్టేషన్లో సిబ్బంది మధ్య గొడవలు పెట్టి, తమను సీఐ వేధిస్తోందని ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇచ్చిన ఎస్ఐ, కానిస్టేబుళ్లు ఈ ఘటనపై విచారణ జరిపి, ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని తెలిపిన ఎక్సైజ్ సూపరింటెండెంట్

# శివనామస్మరణతో మారుమోగుతున్న దేవాలయాలు



**పెద్దపల్లి జిల్లా నివాస్ న్యూస్ నవంబర్5**

తెలుగు రాష్ట్రాల్లోకార్తీక పౌర్ణమిని బుధవారం తెల్లవారుజాము నుండి ఘనంగా జరుపుకుంటు న్నారు. శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపారాధన చేసి, అరటి డొప్పలలో దీపాలు వెలిగించి నదిలో వదులుతున్నారు. శ్రీశైలంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా మల్లన్న దర్శనానికి భక్తులు పోటె త్తారు. తెల్లవారుజాము నుండే పాతాళగంగలో పుణ్య స్ధానాలు ఆచరించి స్వామిఅమ్మవార్ల దర్శనార్ధం క్యూలైన్లలో బారులు తీరారు. స్వామి అమ్మవార్ల దర్శనానికి 4 గంటల సమయం, ప్రత్యేక దర్శానికి 2 గంటల సమయం పడుతుంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. ఆలయాల్లో దీపాలు వెలిగించి, పూజలు, అభిషేకాలు చేస్తున్నారు. వరంగల్ వేయిస్తంబాల దేవాలయం, భూపాలపల్లి జిల్లా కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, రాజన్న జిల్లాలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి, రామప్ప దేవాలయం, కురవి వీరభద్రస్వామి, పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ కొనసాగుతుంది.

# వైట్‌కాలర్ ఉద్యోగ నియామకాల్లో 9 శాతం పతనం



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా కార్యాలయ ఉద్యోగ నియామకాలు (వైట్‌కాలర్) క్షీణించాయని నౌకరీ డాట్‌కామ్ జాబ్‌స్పీక్ ఇండెక్స్ రిపోర్ట్ వెల్లడించాయి. గడిచిన నెలలో 9 శాతం పడిపోయాయని తెలిపింది. గతేడాది ఇదే నెలతో పోల్చితే దసరా, దీపావళి పండుగ సెలవులు నియామక ప్రక్రియపై తీవ్ర ప్రభావం చూపాయని పేర్కొంది. కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు, రిక్రూట్‌మెంట్ ఏజెన్సీల శోధన ఫలితాల ఆధారంగా ప్రతి నెలా ఈ ఇండెక్స్‌ను విడుదల చేస్తుంది. గడిచిన నెలలో మొత్తం నియామక కార్యకలాపాలు స్తంభించినట్టు వెల్లడించింది

# చట్నీ మీద పడిందని వ్యక్తిని కిరాతంగా హతమార్చిన యువకులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్5**

రెండు గంటలపాటు కారులో తిప్పుతూ.. సిగరెట్లతో కాల్చుతూ చివరికి కత్తితో కిరాతకంగా హత్య చేసిన నలుగురు యువకులు(ఒక మైనర్) హైదరాబాద్– నాచారం ప్రాంతంలో అర్ధరాత్రి 2 గంటలకు సరదాగా కారులో తిరుగుతున్న మహమ్మద్ జునైద్(18), షేక్ సైపుద్దీన్(18), మణికంఠ(21), మరో బాలుడు(16)ను, ఎల్బీ నగర్ వద్ద లిఫ్ట్ అడిగిన ఉప్పల్ ప్రాంతానికి చెందిన మురళి కృష్ణ(45) అనే వ్యక్తి దారి మధ్యలో ఎన్జీఆర్ఐ ప్రాంతంలో యువకులతో కలిసి టిఫిన్ చేస్తుండగా, ఒక యువకుడిపై అనుకోకుండా చట్నీ పడింది దీంతో మురళి కృష్ణను కారులో బలవంతంగా ఎక్కించుకుని, నా మీదే చట్నీ పోస్తావా అంటూ, పిడి గుద్దులు గుద్దుతూ నరకం చూపించిన యువకులు రెండు గంటలు కారులో తిప్పుతూ, సిగరెట్లతో కాల్చుతూ, చివరికి కత్తితో మురళి కృష్ణను పొడిచిన కిరాతకులు నిందితుల నుండి తప్పించుకునేందుకు, కారు దూకి పారిపోతుండగా, వెంబడించి మరీ హతమార్చిన పోకిరీలు మురళి కృష్ణ చనిపోయాడని నిర్ధారించుకుని, మార్గ మధ్యలో కత్తి పడేసి, మల్లాపూర్ కేఎల్ రెడ్డి నగర్ ప్రాంతంలో కారు పార్క్ చేసి పారిపోయిన యువకులు పలు బృందాలుగా ఏర్పడి, నిందితుల సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా వారిని అరెస్టు చేసి రిమాండుకు తరలించిన పోలీసులు.

# రేగళ్ల బీసీ కాలనీలో మురుగు కాలువలతో ఇబ్బందులు.

## సమస్యను వెంటనే పరిష్కరించాలి : గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ వాంకుడోత్ అమర్ సింగ్





**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

స్థానిక మండలంలోని రేగళ్ల గ్రామపంచాయతీ బీసీ కాలనీలో మురుగు కాలువల దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ వాంకుడోత్ అమర్ సింగ్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాలనీలోని మురికి కాలువలను తక్షణమే శుభ్రపరచి,నీటితో నిండకుండా ఎప్పటికప్పుడు శుభ్రతను కాపాడే చర్యలు తీసుకోవాలని స్థానిక సెక్రటరీకి,మండల అధికారులకు డిమాండ్ చేశారు.ప్రజలు ఈ దుర్వాసన వల్ల వివిధ రకాల రోగాల బారిన పడే ప్రమాదం ఉందని, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు తేజావత్ వెంకన్న, వాంకుడోత్ సురేష్, ధరావత్ వెంకన్న,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధిత ప్రాంతాలకు సిపిఎం హనుమకొండ పశ్చిమ మండల కమిటీ ఆధ్వర్యంలో పర్యటన

## పర్యటన ప్రారంభం సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు ఎల్ దీప ప్రారంభించారు





**హనుమకొండ జిల్లా నవంబర్ 5 న్యూస్**

ఈ పర్యటనకు బృందం నాయకులు మండల కార్యదర్శి వి వీరన్న మాట్లాడుతూ ప్రారంభ సభలో సమ్మయ్య నగర్ గాంధీనగర్ తులసి బార్ చర్చి గోపాల్పూర్ చెరువు మత్తడి జవర్ కాలనీ రేణుక ఎల్లమ్మ కాలనీ సిపిఎం గోపాల్పూర్ కాలనీ దళితవాడ సిపిఎం ఇంజనీరింగ్ కాలనీ ముగింపు సభ జరిగింది ఇందులో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ముందుగా అన్ని కాలువలను క్లీన్ చేయాలని పిలుపునిచ్చిన జి డబ్ల్యూ ఎం సి అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు కుట్రజేసి గోపాల్పూర్ దక్కు డ్రైన్కు ఉన్న గేట్లను తొలగించకుండా వేసి ఉండడం వల్ల అన్ని కాలనీలో మునిగాయని

అధికారుల ప్రభుత్వ తప్పిదము వల్లనే ఈ నష్టము జరిగింది తప్ప శాస్త్రీయంగా జరగలేదని అన్నారు ఎక్కడి ప్రాంతం నీళ్లు ఆ ప్రాంతం నుండి డ్రైనేజీలలో పంపి ఉన్నట్లయితే ఇంత ఫ్లో వచ్చేది కాదు గేట్లను మూసివేసి చెరుకట్ట తెగడానికి కారణమయ్యారు ఎందుకు ఇలా జరుగుతుందంటే రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు రాజకీయాల్లో ఈ డివిజన్లో ఉండటం వల్ల పేద ప్రజలు మద్దతు ప్రజలపై కుట్ర పన్నుతున్న విషయము కనబడుతుంది

వరద ముంపు గురైన అన్ని కాలనీలకు ఇప్పటికీ శానిటేషన్ పనులు కానీ దోమల నివారణ మందులు కానీ బురద తీసివేయటం పని గానీ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పని గానీ రోడ్డు గుంతలు పడితే పూడ్చే పని నామమాత్రంగా చేసి చేతులు దులుపుకుంటున్నారు అన్ని ఏరియాలో కరెంట్ పోల్స్ విరిగాయి కొట్టుకుపోయాయి వీటిని వెంటనే మరమ్మత్తులు చేయాలి

ప్రభుత్వము గుడిసెలు మునిగిన ప్రాంతానికి సర్వే చేయాలి




నష్టాన్ని అంచనా వేయాలి ప్రజలను ఆదుకోవాలి

యుద్ధ ప్రాతిపదికన అన్ని డివిజన్లో పనులు జరిగే విధంగా అధికార యంత్రము అప్రమత్తంతో పనిచేయాలని

కోట్లాది రూపాయల ప్రజల ఆస్తులు కొట్టుకుపోయిన సర్వే చేసే బృందాలు కొన్ని ప్రాంతాల్లో సర్వే చేయట్లేదని అన్నారు గోపాల్పూర్ గుడిసెల్ని చూసే నాథుడు లేదని అన్నారు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన మొండిగా వ్యవహరిస్తున్నారు

దీనికి నిరసనగా ప్రజల్ని ధైర్యం చెబుతూ అన్ని ప్రాంతాలు తిరుగుతూ పోరాటమే మార్గము ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుదాం అని ఈ ర్యాలీ ఈ పర్యటన జరిగింది ఈ పర్యటనలో సిపిఎం మండల కమిటీ నాయకులు కే రవీందర్ వి రాజు కడియాల ప్రసాద్ రమేష్ లతా అనిత రాధిక సాంబన్న సమ్మయ్య లాలు ప్రభాకర్ రవి నాయక్ సబిత పావని పాల్గొన్నారు

# విధి నిర్వహణలో అలసత్వాన్ని సహించం

అమరావతి బ్యూరో : విధి నిర్వహణలో అలస త్వాన్ని ప్రదర్శించే వారిపై కఠిన చర్యలకు వెనుకాడబోమ ని అధికారులను ఎక్సైజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా హెచ్చరించారు. మంగళగిరిలోని ఎక్సైజ్‌శాఖ కమిషనర్ కార్యాలయంలో అన్ని జిల్లాల అధికారుల తో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ.. ములకల చెరువు వంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. నేరం జరిగిన సందర్భంలో పాటించాల్సిన సాధారణ ప్రొటోకాల్‌ను అనుసరించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై రాష్ట్ర స్థాయిలో ఎక్సైజ్‌శాఖ కమిషనర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్లు ప్రతి 15 రోజులకు ఒక పర్యాయం సమీక్ష నిర్వహించాలన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి సహా మరో 4 జిల్లాల్లో అధికారుల పనితీరుపై ఎక్సైజ్‌శాఖ డైరెక్టర్ సిహెచ్ శ్రీధర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కల్లు విక్రయాల పరిణామాలను తరచూ గమనిస్తూ ఉండాలన్నారు. రానున్న రెండు రోజుల్లో ఈ అంశంపై జిల్లా స్థాయిలో పూర్తి సమాచారంతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వివిధ స్థాయిల్లో ఉన్న క్రమశిక్షణ కేసులను విచారించి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. పర్మిట్ రూమ్ లైసెన్స్ ఫీజు బకాయిలు వసూలు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో విక్రయించే ప్రతి మద్యం సీసాను తప్పనిసరిగా సురక్షా యాప్‌తో స్కాన్ చేయాలని సూచించారు. నవోదయం 2.0 అమలుకు సంబంధించి శ్రీకాకుళం, మన్యం జిల్లాల్లో కొంత బాధ్యతా రాహిత్యం కనిపిస్తుందని పేర్కొన్నారు.

# వైరా ఎమ్మెల్యేను కలిసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్, వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్

## తుల్జా భవాని జాతర ఏర్పాటుకు స్థలం, నిధులు కేటాయించాలని వినతి

## హైదరాబాద్‌కు తరలివెళ్లిన ఉద్యోగ, ఉపాధ్యాయ, సాధులు,బంజార సంఘాల నాయకులు







నివాస్ న్యూస్ కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్, శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని జాతర ఏర్పాటుకు చేయుట గురించి కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,తెలంగాణ అటవీ శాఖ బోర్డు సభ్యులు, వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్,వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్‌ల ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందచేశారు. జిల్లాకు చెందిన బంజారా ఉపాధ్యాయ,ఉద్యోగ, సాధులు, బంజారా సంఘాల నాయకులు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు సుమారు 50 మందికిపైగా హైదరాబాద్ కు తరలి వెళ్లి ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను కలిశారు. ఈ సందర్భంగా బంజారా సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బంజారాల ఆరాధ్య దైవాలకు సంబంధించి ఎటువంటి ఆలయాలు,జాతర స్థలాలు లేవని, దీనివల్ల ప్రతీ యేటా జాతరలు నిర్వహించేందుకు బంజారా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బంజారాలు కీలకపాత్ర పోషించారని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 4 లక్షలకు పైగా బంజారా జనాభా ఉన్నారని పేర్కొన్నారు.గతంలో జిల్లా కేంద్రంలోని రేగళ్ల ప్రాంతంలో కొంత స్థలాన్ని ప్రభుత్వం కేటాయించినప్పటికీ అనివార్య కారణాల వల్ల ఆలయ నిర్మాణం జరగలేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.సంత్ శ్రీశ్రీశ్రీ సేవా లాల్ మహారాజ్, శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని ఆలయ నిర్మాణంతోపాటు జాతర నిర్వహణ కోసం అవసరమైన స్థలాన్ని అన్ని అనుమతులతో ప్రభుత్వం కేటాయించే విధంగా కృషి చేయడంతోపాటు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయాలని, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి త్వరితగతిన అన్ని అనుమతులతో స్థలం కేటాయించడంతోపాటు జాతర నిర్వహణకు అవసరమైన నిధులు,సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జేఏసీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్‌ను కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బంజారాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను విన్నవించారు.శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని జాతర ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జగదంబసేన వ్యవస్థాపక అధ్యక్షులు తేజావత్ రాములు,సాధుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నూనావత్ శంకర్,బిచ్చ సాధు,వస్రాం సాధు,బంజారా భవన్ పాల్వంచ కమిటీ నాయకులు భూక్య చందు, బానోత్ రాము,జిల్లా జేఏసీ నాయకులు ధరావత్ కాన్షీరాం, బానోత్ రమేష్,డాక్టర్ వెంకట్, జాటోత్ భరత్,టిఎస్‌టిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షులు బి.మోహన్, సపావత్ బాలకృష్ణ,జర్పుల బిక్కులాల్,సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు మాళోత్ శివ నాయక్,ధరావత్ కృష్ణ, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ కేశవ్ నాయక్,ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి గుగులోత్ మోహన్ నాయక్,చంద్రుగొండ మండల అధ్యక్షులు భూక్య రాందాస్ రాథోడ్,జిల్లా నాయకులు బానోత్ చందర్ నాయక్, ఏజెన్సీ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బానోత్ లాల్‌సింగ్ నాయక్,సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ భద్రు నాయక్,భారతీయ గోర్‌బంజారా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ గణేష్, గుగులోత్ కోటి, బానోత్ రాము,జర్నలిస్టు సంఘాల నాయకులు బానోత్ నాగేశ్వరరావు,బానోత్ రమేష్, బానోత్ రాందాస్,ధరావత్ వెంకన్న,బీఆర్ఎస్ నాయకులు మూడ్ జయరాం నాయక్, బీజేపీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు మాళోత్ గాంధీ నాయక్,సీపీఐ నాయకులు మాళోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా మంత్రి వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్. జూబ్లీహిల్స్ లో.ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి తో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, వెంగళరావు నగర్ ముదిరాజ్ సంఘం సభ్యులు పాండు,అశోక్,రఘు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చి నవీన్ యాదవ్ గెలిపించుకొని మంత్రి వాకిటి శ్రీహరి కి గిఫ్ట్ గా ఇస్తామని వాగ్దానం చేసిన వెంగళరావు నగర్ ముదిరాజ్ సంఘం సభ్యులు

మంత్రి వాకిటి శ్రీహరి

గతంలో జనాభా పరంగా ముదిరాజుల సంఖ్య ఎక్కువ జనాభా అని చెప్పుకునే వాళ్ళం కానీ అధికారిక లెక్కలు లేవు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కులగణన చేసి అధికారికంగా ముదిరాజ్లు ఎక్కువ జనాభా ఉన్నారని తేల్చింది గత 10 ఏళు బి.ఆర్.ఎస్ పార్టీ ముదిరాజ్లను పట్టించుకోలేదు మొదటిసారి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారికి మత్స్య శాఖ కేటాయించారు నేను మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మత్స్య శాఖకు అధికంగా నిధులు కేటాయించాలని అని ముఖ్యమంత్రిని అడగానే... గతంలో ఎన్నడూలేని విధంగా 123 కోట్ల బడ్జెట్ కేటాయించారు కాంగ్రెస్ పార్టీకి ముదిరాజ్లు ఎందుకు ఓటు వేయాలంటే గతంలో బీసీ – డీ నుండి బీసీ – ఎ కి మార్చుతాం అని గతంలో జడ్చర్లలో రాజశేఖర్ రెడ్డి మాట ఇచ్చారు మళ్ళీ ఇప్పుడు రేవంత్ రెడ్డి బీసీ– డీ నుండి బీసీ – ఏ కు ముదిరాజ్ సామాజిక వర్గానికి మార్చుతాం అని హామీ ఇచ్చారు నేను ముదిరాజ్ బిడ్డను కాబట్టే ఈరోజు ఎమ్మెల్యే అయ్యాను,మంత్రి అయ్యాను బీసీలకు 42% రిజర్వేషన్ అమలైతే అసెంబ్లీలో బీసీ గొంతుకలు ఏ విధంగా ఉంటుందో ఒకసారి ఆలోచించండి అన్ని వర్గాల గురించి ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీ ముదిరాజుల అభివృద్ధికి కృషి చేస్తాను 10 ఏళ్లు అధికారంలో ఉండి జూబ్లీహిల్స్ ను అభివృద్ధిని నిర్లక్ష్యం వహించింది మన కోసం పనిచేసే వారికి ఓటు వేయాలి ఈ ప్రాంత అభివృద్ధికి నవీన్ యాదవ్ కృషి చేస్తాడు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జూబ్లీహిల్స్ కన్నా గ్రామాలు అభివృద్ధిలో ఉన్నాయి బి.ఆర్.ఎస్ హయాంలో ఇక్కడ అభివృద్ధి జరగలేదు ప్రచారం సమయంలో ప్రజలు ఈ ప్రాంత అభివృద్ధి కోరుకున్నారని కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుంది నవీన్ యాదవ్ కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి ఈ సందర్భంగా ముదిరాజ్ సామాజిక వర్గ నాయకులు మాట్లాడుతూ పాలమూరు జిల్లా వచ్చినా మాపై కొందరు దాడి చేస్తే మాకు సహాయం చేసిన వ్యక్తి చిన్న శ్రీశైలం యాదవ్ ముదిరాజ్లు ఆపదలో ఉన్న అనేక సందర్భాల్లో నవీన్ యాదవ్ తోడు ఉన్నాడు.

# కార్తీక పౌర్ణమికి ప్రగతి నగర్ శివాలయంలో భక్తుల రద్దీ

## ప్రత్యేక పూజలు చేసుకున్న భక్తులు





నివాస్ న్యూస్ కొత్తగూడెం

కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రగతినగర్ శివాలయంలో బుధవారం కొత్తగూడెం స్పెషల్ జ్యూడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం 3 టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, ఏ.ఎస్.ఐ. బి.వి.ఆర్.రఘు ,పిసి భూక్యా జయాత్ర%శీ%, మద్దినేని వెంకటేశ్వర్లు,చౌరంగి శ్రీనివాస్, జడల కోటేశ్వరరావు లకు ఆలయ పూజారి కొండవీటి దత్తాత్రేయ శర్మ ఆశీర్వచనములు అందజేశారు.ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# నారా భువనేశ్వరికి పురస్కారాలు.. తెలుగు ప్రజలందరికీ గర్వకారణం నందమూరి బాలకృష్ణ



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 5

ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి లండన్‌లో రెండు అంతర్జాతీయ పురస్కారాలను అందుకోవడంపై ఆమె సోదరుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

# తుపాను పంట నష్టం నమోదు మరో 2 రోజులు పొడిగింపు.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 5పంట నష్టం నమోదు మరో 2 రోజులు చేయాలని అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు. రాష్ట్రంలో ఈ–క్రాప్ నవెూదు వందశాతం జరిగింది.. తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం. ఈ–క్రాప్ నమోదు చేయలేదని జగన్ అబద్ధాలు చెబుతున్నారు. జగన్ ఎక్కడికి వచ్చినా ఈ–క్రాప్ నమోదైందో లేదో చూపిస్తా : మంత్రి అచ్చెన్నాయుడు

# కమిషనరేట్ పరిధిలోని ఎస్‌హెచ్‌వోలు, సీనియర్ అధికారులతో సజ్జనార్ సమీక్ష





హైదరాబాద్ నివాసం నవంబర్ 5

హైదరాబాద్‌లోని ఐసీసీసీ ఆడిటోరియంలో జరిగిన సమీక్ష సమావేశం మెరుగైన పోలీసింగ్ కోసం శాంతి భద్రతలు–నిర్వహణ, నేరాల నియంత్రణ–దర్యాప్తు, కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్–టెక్నాలజీ అడాప్షన్, మానవ వనరుల నిర్వహణ, తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులకు వివరించిన సజ్జనార్.

# తిరుమల టీటీడీ ఛ్కైర్మన్‌గా ఏడాది పూర్తి చేసుకున్న బీఆర్ నాయుడు.



తిరుమల నివాస్ న్యూస్ నవంబర్ 5ఏడాది కాలంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నాం.. తొలి సమావేశంలోనే అన్యమతస్తులను తొలగించాలని నిర్ణయం. ఇప్పటికే కొందరు అన్యమతస్తులను తొలగించాం.. దశలవారీగా అన్యమతస్తులను తొలగిస్తున్నాం. లడ్డూ, అన్నప్రసాదాల్లో నాణ్యత పెంచాం.. శ్రీవారి అన్నప్రసాదంలో వడను తీసుకువచ్చాం. తిరుపతివాసులకు మొదటి మంగళవారం దర్శనం కల్పిస్తున్నాం.. టీటీడీ సౌకర్యాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తిరుమలలో కాటేజీలు, గెస్ట్‌హౌస్‌లకు శ్రీవారి పేర్లు వచ్చేలా పెట్టాం. స్విమ్స్ అభివృద్ధికి నిపుణుల కమిటీ ఏర్పాటు చేశాం.. కమిటీ నివేదిక ఆధారంగా స్విమ్స్ ఆస్పత్రికి రూ. 71 కోట్లు ఇచ్చాం.శ్రీనివాస సేతు పేరును తిరిగి గరుడ వారధిగా మార్చాం : టీటీడీ ఛ్కైర్మన్ బీఆర్ నాయుడు

# బలగం సరిత శ్రీధర్ ల కుమార్తె పుట్టినరోజు వేడుకలకు హాజరైన ఐక్య తల్లిదండ్రుల సంఘం నాయకులు






నివాస్ న్యూస్ చుంచు పల్లి

ఐక్య తల్లిదండ్రుల సంఘ సభ్యుడు బలగం శ్రీధర్ సరిత ల కుమార్తె కుమారి షైనీ పుట్టినరోజు సందర్భంగా సంఘం నాయకులు హాజరై ఆశీర్వదించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మారుతి రత్నాకర్, ఎ టి ఈ సి జిల్లా అధ్యక్షులు మాళోత్ బాలు నాయక్, యూపిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రోజు మోహన్, సంఘ కమిటీ సభ్యులు భాస్కర్ తదితరులు హాజరై, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# కాళ్ల పారాణి ఆరకముందే కాటికెళ్లిన నవ వధువు. పాపం ఎంత కష్టమొచ్చిందో!



సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 5సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం వెలుగు చూసింది. అత్తింటి వేధింపులు భరించలేక నవ వధువు ఆత్మహత్య చేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగిన వివాహిత హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అత్తింటి వేధింపులు భరించలేక పెళ్లై మూడు నెలలకే నవ వధువు పురుగుల మందు సేవించి ఆత్మహత్య కు పాల్పడ్డ సంఘటన సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో చోటు చేసుకుంది. బాధితురాలి తల్లిదండ్రుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గజ్వేల్ ఏసీపీ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.. గజ్వేల్ పట్టణానికి చెందిన కండెల రోహిత్ కు, వసంత (21)తో గత మూడు నెలల క్రితం వివాహం జరిగిందని, అయితే పెళ్లి జరిగిన నెల వరకు భార్య భర్తలు ఇద్దరు మంచిగా ఉన్నారు. కానీ ఇటీవలే భర్త రోహిత్ అతని తల్లి తండ్రులు కలిసి వసంతను వేదింపులకు గురి చేసినట్టు పోలీసులు తెలిపారు. దీంతో వీళ్ళ వేదింపులు భరించలేక వసంత ఈ నెల ఒకటో తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడగా చికిత్స పొందుతూ ఈ రోజు మృతి చెందిందని ఏసీపీ తెలిపారు. మరోవైపు వసంత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తన కూతురు మృతికి అత్తింటి వేధింపులే కారణమని , అదనపు కట్నం కోసం వసంతను వేధించడంతోనే ఆత్మహత్యకు పాల్పడిందని ఆరోపించారు. తన కూతురి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని వసంత కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.బి

# ఎస్ఆర్‌ఎంలో విద్యార్థులకు అస్వస్థత

గుంటూరు జిల్లా ప్రతినిధి : రాజధాని అమరావతిలోని నీరుకొండ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో నాణ్యమైన ఆహారం లభించక గత కొన్ని రోజులుగా వందలాది మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులు తెలిపిన సమాచారం ప్రకారం%ౌ% గతనెల 29 నుంచి నిత్యం 20 నుంచి 30 మంది విద్యార్థులు కడుపు నొప్పి, ఆహారం జీర్ణం కాకపోవడం, వాంతులు, విరోచనాలు వంటి సమస్యలతో అల్లాడుతున్నారు. వీరికి ప్రాథమిక చికిత్స చేయించి, మందులు సరఫరా చేసి నిర్వాహకులు చేతులు దులుపుకొంటున్నారు. భోజనం, అల్పాహారం పంపిణీలో మార్పులు చేయడం లేదు. దీనిపై విద్యార్థులు విశ్వవిద్యాలయంలో ఆందోళన వ్యక్తం చేసినా, నిరసన తెలిపినా నిర్ధాక్షిణ్యంగా అణచి వేస్తున్నారు. ఈ నేపథ్యంలో దాదాపు ఆరుగురు విద్యార్థులు రెండు రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో వారిని మంగళగిరి ఎన్ఆర్ఐ, తాడేపల్లి మణిపాల్ ఆస్పత్రికి, విజయవాడలోని మరో ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ విషయం బుధవారం మీడియా ద్వారా జిల్లా అధికారులకు సమాచారం అందడంతో జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, పలువురు అధికారులు విశ్వవిద్యాలయాన్ని సందర్శించి పరిస్థితులపై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడేందుకు ప్రయత్నించారు.

## హైదరాబాద్‌లో విషాదం.. కూతురితో కలిసి హుస్సేన్ సాగర్‌లో దూకిన తల్లి



హైదరాబాద్ నివాస్ న్యూస్ 5

ఇటీవల బహదూర్‌పురా పీఎస్‌లో CA కీర్తిక అగర్వాల్ (28), రెండేళ్ల కుమార్తె కనిపించడం లేదని మిస్సింగ్ కేసు ఈ క్రమంలో నవంబర్ 2న హుస్సేన్ సాగర్‌లో యువతి మృతదేహం లభ్యం.. అది కీర్తికదేనని గుర్తింపు అనంతరం కీర్తిక కుమార్తె కోసం గాలింపు చర్యలు చేపట్టగా.. మంగళవారం హుస్సేన్ సాగర్‌లో లభ్యం కుటుంబ కలహాలతోనే కీర్తిక సూసైడ్ చేసుకుందని గుర్తించి.. కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు షురూ.

## సరిహద్దుల్లో ఎదురు కాల్పులు.. ముగ్గురు మావోయిస్టుల మృతి?



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 5

ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దులోని బీజాపూర్ జిల్లాలో బుధవారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. జిల్లాలోని తాళ్లగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నారం-మరిమల అడవుల్లో కాల్పులు జరుగుతున్నట్లు సమాచారం.

## 27న సింగపూర్‌కు ఉత్తమ ఉపాధ్యాయులు

అమరావతి బ్యూరో బీ అధునాతన విద్యా విధానాలపై అధ్యయనానికి రాష్ట్రంలో 78 మంది బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీతలను ఈ నెల 27న సింగపూర్ పంపేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. విద్యాశాఖపై ఉండవల్లిలోని తన నివాసంలో బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. డిసెంబరు రెండో తేదీ వరకు ఉపాధ్యాయులు సింగపూర్‌లోని ప్రముఖ పాఠశాలలను సందర్శించి అక్కడి అధునాతన సాంకేతికతతో అనుసరిస్తున్న బోధనా పద్ధతులు, తరగతి గదుల్లో వాతావరణం తదితరాలపై పూర్తిస్థాయి అధ్యయనం చేయాలని తెలిపారు.


## టీవీ5 మూర్తిపై కేసు నమోదు చేసిన కూకట్‌పల్లి పోలీసులు.



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్5

తన ఫోన్ ట్యాప్ చేసి రూ.10 కోట్లు డిమాండ్ చేస్తున్నాడని కోర్టును ఆశ్రయించిన నటుడు ధర్మ సత్యసాయి మహేష్. కోర్టు ఆదేశాలతో కేసు నమోదు చేసిన పోలీసులు. హైదరాబాద్ TV5 మూర్తి తన ఫోన్ ట్యాప్ చేసి, తన వ్యక్తిగత వివరాలు టెలికాస్ట్ చేస్తూ రూ.10 కోట్లు డిమాండ్ చేస్తున్నాడని కోర్టును ఆశ్రయించిన ఏపీ మాజీ మంత్రి కాకాని వెంకటేశ్వరరావు కుమారుడు, నటుడు ధర్మ సత్యసాయి మహేష్ మహేష్‌తో ఉన్న విభేదాల నేపథ్యంలో, TV5 మూర్తితో కలిసి మాదాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అతని భార్య గౌతమి చౌద ఈ నేపథ్యంలో తన ఫోన్ ట్యాప్ చేసి, వ్యక్తిగత విషయాలను టీవీలో టెలికాస్ట్ చేసి, రూ.10 కోట్లు ఇవ్వాలని మూర్తి బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన నటుడు మహేష్ కోర్టు ఆదేశాలతో A1 గా గౌతమి చౌదరి, A2 గా TV5 మూర్తిని చేరుస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన కూకట్‌పల్లి పోలీసులు

## జిల్లాల పునర్విభజనపై ఇవాళ మంత్రి వర్గ ఉప సంఘం సమావేశం



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్5

మధ్యాహ్నం ఏపీ సచివాలయంలో సమావేశం అమరావతి : కొత్త జిల్లాల ఏర్పాటు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామాల పేర్లు మార్పులు చేర్పులపై చర్చ ఈ నెల 10న జరిగే క్యాబినెట్ సమావేశంలో జిల్లాల పునర్విభజనపై నిర్ణయం ఇప్పటికే సీఎం చంద్రబాబుతో భేటీ అయిన మంత్రి వర్గ ఉప సంఘం కైకలూరు సెగ్మెంట్ ను కృష్ణా జిల్లాకు, నూజివీడు,గన్నవరం రెండు నియోజకవర్గాలును ఎన్టీఆర్ జిల్లాలో, పెనుములూరు కృష్ణా జిల్లా లోనే ఉండేటట్లు ప్రతిపాదనలు మదనపల్లి, మార్కాపురం కొత్త జిల్లా కేంద్రాలుగా ప్రతిపాదనలు పీలేరు, అద్దంకి, గిద్దలూరు, మడకశిర కేంద్రాలుగా కొత్త రెవెన్యూ డివిజన్లుగా ప్రతిపాదన.

# రేవంతన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం

### బీసీ బిడ్డ నవీన్ యాదవ్ కు ప్రజల్లో అపూర్వ స్పందన
### షేక్ పేట్ లో సిఎం రేవంత్ రోడ్ షో
### నీలం మధు ఆధ్వర్యంలో భారీగా తరలిన ప్రజలు..
### జెండా ఊపి ర్యాలీ ప్రారంభం..
### కాంగ్రెస్ గెలవడం ఖాయమని ధీమా





హైదరాబాద్ నివాస్ నవంబర్ 5

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బీసీ బిడ్డ నవీన్ యాదవ్ కు టికెట్ ఇచ్చి బీసీలను ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ లోకమంతా రుణపడి ఉంటామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని షేక్ పేట లో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షో కు టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్, మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, కొండా సురేఖ, అజారుద్దీన్, తదితరులతో కలిసి నీలం మధు పాల్గొన్నారు.

నీలం మధు కు ఇంచార్జి ఇచ్చిన 5 డివిజన్ల నుంచి భారీగా ప్రజలు తరలి వెళ్లారు.

సమావేశానికి తరలి వెళ్లే ముందు నీలం మధు మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అగ్ర వర్ణాలకు టిక్కెట్లు కేటాయిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ యాదవ బిడ్డ నవీన్ యాదవ్ కు టికెట్ కేటాయించిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని తెలంగాణలో ఉన్న అన్ని బీసీ కులసంఘాలు స్వాగతిస్తున్నాయని కొనియాడారు. స్వచ్ఛందంగా బీసీ కులసంఘాల నాయకులు జూబ్లిహిల్స్ నియోజవర్గానికి తరలి వచ్చి స్వచ్ఛంధంగా ప్రచారం నిర్వహిస్తున్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్ధి నవీన్ యాదవ్ కు ఎక్కడ వెళ్లిన అపూర్వ స్పందన లభిస్తుందని అన్నారు. నవీన్ యాదవ్ కు మద్దతుగా అన్ని బీసీ కులాలు కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలుస్తున్నాయని ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ జూబ్లిహిల్స్ లో భారీ మెజార్టీ తో విజయం సాధించడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమాలలో డివిజన్ ఇంచార్జీలు, కాంగ్రెస్ శ్రేణులు, స్థానిక ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు

## రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికైనా ఈ దరిద్రపు ఉచిత బస్ స్కీం తీసేయండి,, ఇప్పటికే ఎన్నో ప్రమాదాలు జరిగి ఎంతో మంది చచ్చారు ఎన్నో బస్సులు పాడైనాయి.



జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 5

ఇవాళ జగిత్యాల జిల్లాలో 50 మంది ఎక్కాల్సిన బస్సులో 170 మందిని ఎక్కించడంతో ఓవర్ లోడుతో ఊడిపోయిన బస్సు చక్రాలు ఉచిత పథకాలకు అలవాటు పడితే ఇలాగే ఉంటుంది మహిళలు కుడా టికెట్ డబ్బులు మిగులుతున్నాయి అని చూస్తున్నారు కాని ఇంటికి పోతమా పైకి పోతమా అని ఊహించట్లేదు... నిజంగా పని మీద తిరిగే వాళ్ళు 40,50% మాత్రమే,,, మిగత అందరు టైం పాస్ కు లేదా అవసరం లేకున్న ప్రయాణం చేయడం ... లేదా ఎలాగో ఉచితం కదా అని అటు ఇటు తిరగడం చేస్తున్నారు.... ఇప్పటికైనా ఉచిత బస్ తీసేయండి అని మహిళలే ధర్నా చేస్తే అందరికి మంచిది....

# ప్రవేట్ , ఆర్టీసి ట్రావెలింగ్ బస్సుల్లో ముమ్మర తనిఖీలు .

### వాహనాల తనిఖీలు , భద్రతా ప్రమాణాల పర్యవేక్షణ
### భద్రతా ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటాం
### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 5

ఇటీవల బస్సు ప్రమాద ఘటన నేపథ్యంలో ప్రైవేట్ , ఆర్టీసి ట్రావెలింగ్ బస్సులలో ముఖ్యంగా రాత్రి పూట తిరిగే బస్సులలో సరైన భద్రతా చర్యలు మరియు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ బుధవారం తెలిపారు. ఇటీవల జరిగిన బస్సు దుర్ఘటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను అప్రమత్తంగా ఉండాలని తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీలు చేస్తున్నారు. ప్రయాణికుల రక్షణ మరియు భద్రతా ప్రమాణాలను పరిశీలించి, అవి సక్రమంగా ఉన్నాయో లేదో నిర్ధారించడానికి విస్తృత తనిఖీలు చేపట్టారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవర్‌ల లైసెన్సులు, బస్సుల్లోని భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేసి భద్రతా ప్రమాణాలు పాటించాలని వారిని హెచ్చరించి పంపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా భద్రతా ప్రమాణాలు పాటించని ప్రవేట్ ట్రావెల్స్ బస్సుల యాజామాన్యాల పై చర్యలు తీసుకోనున్నామని పోలీసు అధికారులు హెచ్చరించారు. పోలీసులు "ఫేష్ వాష్ అండ్ గో " కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు ఫేష్ వాష్ అండ్ గో కార్యక్రమం చేపట్టారు. హైదరాబాద్- బెంగుళూరు, హైదరాబాద్ - చైన్నె ల నేషనల్ హైవే - 40, నేషనల్ హైవే - 44 ల లో ఉన్న పుల్లూరు టోల్గేట్, అమకతాడు టోల్గేట్, నన్నూరు టోల్గేట్ లలో లారీలు, బస్సులు, కార్లు, మినీ వ్యాన్లు, లగేజీ బొలేరోలను పోలీసులు ఆపి ఆ డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపిస్తున్నారు. వాహనాలు నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని డ్రైవర్లకు గుర్తు చేస్తున్నారు. వాహనాలను డ్రైవర్లు అతి వేగంతో నడపకుండా, నిద్ర మత్తులోకి జారకుండా పూర్తిగా తేరుకుంటే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చనే జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో జిల్లాలో పోలీసులు ప్రధానంగా హైవేలపై ఈకార్యక్రమం నిర్వహిస్తున్నారు.



## పరకామణి కేసు వివరాలుంటే ఇవ్వండి: సీఐడీ డీజీ

తిరుమల నివాస్ న్యూస్ నవంబర్ 5 తిరుమల పరకామణిలో చోరీ కేసుపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని CID డీజీ రవిశంకర్ అయ్యన్నార్ తెలిపారు. డిసెంబర్ 2లోగా హైకోర్టుకు నివేదిక అందజేస్తామని చెప్పారు. నిందితుడు రవికుమార్ హైదరాబాద్లో ఉన్నట్లు తెలిసిందన్నారు. 'భక్తులు, ఇతరుల వద్ద చోరీ కేసుకు సంబంధించిన సమాచారం ఉంటే 9440700921 నెంబర్, adgcid@ap.gov .in మెయిల్ ద్వారా మాకు తెలియజేయండి. వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం' అని తెలిపారు...




## మాజీ మంత్రి కొడాలి నాని అనుచరుడు - గంటా శ్రీనివాసరావు అరెస్ట్



గుడివాడ నివాస్ న్యూస్ నవంబర్ 5

పోలీసు యూనిఫామ్ లో సబ్ ఇన్స్పెక్టర్ ని అంటూ... ఓ పూజారిని బెదిరించిన గంటా శ్రీను.. గుడివాడ మండలం మోటూరు గ్రామంలోని గంగానమ్మ దేవస్థానం పూజారిని బెదిరించి, బలవంతంగా ఆలయ తాళాలు లాక్కొని.. ఆలయంలోని బోర్ మోటార్ తీసుకెళ్లగా...బాధితుడు వెంకటరామయ్య ఫిర్యాదు మేరకు ఘంటా శ్రీనివాసరావుపై గుడివాడ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించిన పోలీసులు.